క్లుప్తంగా

దుకాణాల ఏర్పాటుకు నేడు వేలం

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి గుట్ట వద్ద శనివారం కొబ్బరికాయలు, మిటాయిలు దుకాణాల ఏర్పాటు కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మసిముక్కు మట్టయ్య తెలిపారు. ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర జరుగనున్నందున వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10గంటల లోపు వేలం పాటలో పాల్గొనే వారు గుట్ట వద్ద నిర్వాహకులకు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. కొబ్బరికాలు, మిఠాయిలు, బొంగులు, కొబ్బరి చిప్పలకు వేలం పాట ఉంటుందని పాల్గొనే వారు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాటలో పాల్గొనాల్సి ఉంటుందని చైర్మన్ మట్టయ్య తెలిపారు.

దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ



బస్‌పాసులు పంపిణీ చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, చైతన్య సేవా సంఘం ఆధ్వంలో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాసులు శుక్రవారం అందజేశారు. ఈ పాస్‌లను చార్టర్ అధ్యక్షులు కోల సైదులు మిర్యాలగూడ అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణితో కలిసి అందజేశారు. 100 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు జాటోత్ శంకర్‌నాయక్, సింగు రాంబాబు, సోమయ్య, సింగు సైదులు, గంధం ఓం ప్రకాశ్, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి : మండల పరిధిలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. వందశాతం మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. దాతల సహకారంతో పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాలక్ష్మి, భాగ్యలక్ష్మి, అచ్చాలి, సైదులు, కృష్ణ, మూర్తి, సుమలత, శ్రీనివాస్, షరీఫ్, ప్రేమలత పాల్గొన్నారు.

కాన్షీరాంకు నివాళి



కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

చింతపల్లి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరాం 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ముదిగొండ మొగిలయ్య, లాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



జలాభిషేకం చేస్తున్న పూజారులు

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలో పద్మావతీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా శుక్రవారం విగ్రహాలకు అభిషేకం చేశారు. ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గట్టుపల్లి నిర్మలా మణిపాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ చౌరస్తాలో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌కో జర మేల్కో..

డిండి : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండు సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఎలాంటి కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. నిత్యం జనసాంద్రత రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉన్న ఈ విద్యుత్ ట్రాన్స్ ఫార్మల వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లకు కంచె ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



సీతారాంపురం భగీరథ ట్యాంక్ వద్ద వృథాగా పోతున్న నీరు

వృథాగా కృష్ణా జలాలు

మిర్యాలగూడ : పట్టణంలోని సీతారాంపురం వార్డులో ఏర్పాటు చేసిన మిషన్‌భగీరథ ట్యాంకు ద్వారా రోజుకు వేల లీటర్ల నీరు వృథాగా పోతున్నాయి. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. నెల రోజుల నుంచి నీరు వృథాగా పోతున్న విషయంపై భగీరథ, మున్సిపల్ అధికారులకు వార్డు ప్రజలు రాత పూర్వకంగా రాసిచ్చినప్పటికీ నీటిని వృథాగా పోకుండా అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోజుకు వేల లీటర్ల నీరు వృథాగా పోతున్నాయి. ఈ ట్యాంక్ 15వేల లీటర్ల కెపాసిటీ కలిగి 28, 29, 30, 42 వార్డులకు నిరంతరం నీటి సరఫరా అందిస్తుంది. వృథాగా పోతున్న నీటిని తక్షణమే అధికారులు స్పందించి కట్టడి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు



హాలియా : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని మున్నూరుకాపుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై పలువురు మున్నూరుకాపు నాయకులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో పేద మున్నూరుకాపులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, పందిరి వేణు, కంచి సత్యనారాయణ, కొండేటి శేఖర్, బచ్చలకూరి శ్రీనివాస్, గంధం రామకృష్ణ, కనపర్తి సత్యప్రసాద్, గంధం కృష్ణ, పందిరి సత్యనారాయణ, ముత్యాల నర్సయ్య, బిఎం.నాయుడు, ఉప్పాల సత్యనారాయణ, కూటల రాంబాబు, పందిరి నాగరాజు, రాకేష్‌నాయుడు, సంపత్, శ్రీకాంత్, సోమగాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

హాలియా : మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డికి హాలియా మున్నూరు కాపు సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ఆ సంఘం నాయకులు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం నేతలు మాట్లాడుతూ మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చూపిస్తున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూకాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీను, హాలియా మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపిశెట్టి నరసింహ, కొత్త వెంకటేష్, కోశాధికారి సుగురు నారాయణ, నాయకులు బండి మోహన్, వెంకటయ్య, సైదులు, శ్రీనివాస్, దనుంజయ్య, వెంకన్న, యాదయ్య, ఈశ్వరయ్య, పాండయ్య, ఆంజనేయులు, మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా కట్టుదిట్టం చేయాలి



వాడపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులకు సూచనలు చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేయాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. దామరచర్ల మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దు అయిన వాడపల్లి చెక్‌పోస్టును శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. నిబంధనలకు మించి ఆధారాలు లేని నగదును, బంగారం, మద్యం, మాదకద్రవ్యాలు వంటివి రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ రవి పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



పెద్దవూర : వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లి : సాయి సిద్ధార్థ పాఠశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పెద్దవూర : పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంప్లెక్స్ హెచ్ఎం గవ్వ హిమవంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే విషయంపై పూర్తి అవగాహన వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.వసంతకుమార్, కూన్‌రెడ్డి విజయారెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, కె.మహేష్, ఎన్.శ్రీలత, కె.పద్మ, పి.కృష్ణబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాజు, దుర్గశంకర్, రమేశ్, రాజీవ్, ప్రసాద్, సఫియా, రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్య పరచడంలో వలంటీర్ల పాత్ర కీలకం



ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపీడీఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ అర్బన్ : గ్రామీణ ప్రజలను చైతన్య పర్చడంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల పాత్ర కీలమని ఎంపీడీఓ మేళ్లచెరువు శేషగిరి శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు వారం రోజులు తమ విద్యతో పాటు సామాజిక సేవలు అందించడానికి ముందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. శ్రమదానంతో పాటు ఆరోగ్యం, సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలు, డ్రగ్స్ వాడకం- అనార్థాలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. అనంతరం గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి, ప్రిన్సిపాల్ భిక్షమయ్య, ఎంపీటీసీ వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు లావురి బాలునాయక్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, అధ్యాపకులు రామిరెడ్డి, నరేష్, రేఖ, వెంకన్న, హాము, రమేష్ తదితరులు ఉన్నారు.

అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

అడవిదేవులపల్లి : మండల కే ంద్రంలోని మహిసాసుమర్ధిని అమ్మవారి దేవాలయంలో శుక్రవారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ భార్గవ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్త మల్లారెడ్డి, బండి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రుషికేశ్వర్‌రావు, నగేష్, సుబ్బారావు, మధు, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్ ఉన్నారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



మిర్యాలగూడ అర్బన్ : చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



నిడమనూరు : చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ గంధం పద్మావతి

కొండమల్లేపల్లి : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గుండాల వరలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని రామునిగుండ్ల తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటీఎస్ సుజాత, విజయ సుశీల, కవిత తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : పోషకాహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. మండలంలోని ముకుందాపురం సెక్టార్‌లోని పార్వతీపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషన్ అభియాన్ కార్యక్రమంలో పోషకాలున్న ఆహారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిల్లెట్ల ఉపయోగాలు, వాటిని ఎలా వినియోగించుకోవాలి, తల్లులు, గర్భిణులు ఎంత పరిమాణంలో తీసుకోవాలి, పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాల్సిన అవసరాలను వారికి వివరించారు. భారత సమాజం ఆరోగ్య సమాజంగా ఉండాలని, చిన్నారుల ఆరోగ్యం మీదనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ రుక్మిణి, మనోహరమ్మ, నాగలక్ష్మి, నాగరాణి పాల్గొన్నారు.

రక్త హీనతపై అవగాహన

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రక్త హీనతపై అవగాహన నిర్వహించడంతో పాటు చిరు ధాన్యాలతో కలిగే లాభాలపై అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్లు మాట్లాడుతూ రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి పూర్తిగా తెలుసుకోవడంతో పాటు చిరుధాన్యాల వలన కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల, నాగమణి, రజనీ, ప్రమీల, సైదమ్మ, భారతీ, వాణి, ఎల్లమ్మ, రాణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

అడవిదేవులపల్లి : మండలం గోన్యాతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువుకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. సైదులు, డి. సైదులు, ఫీల్డ్ ఆఫీసర్ మంగ్తా, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, పార్వతి, బుజ్జి, హెల్పర్లు మంజులతో పాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఉన్నారు.

స్టేడియంలో వ్యాపారస్తులకు అనుమతి ఇవ్వొద్దు



నిరసన వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రాజీవ్‌గాంధీ స్టేడియంలో వ్యాపారుస్తులకు ప్రదర్శన నిర్వహించేందుకు అనుమతి ఇవ్వవద్దంటూ శుక్రవారం స్థానికులు, క్రీడాకారులు, కోచ్‌లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ ఈ గ్రౌండ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలి కానీ వ్యాపారస్తులకు కిరాయికి ఇవ్వద్దన్నారు. దీంతో గ్రౌండ్ గుంతలమయం అవుతుందన్నారు. ఈ గ్రౌండ్‌లో క్రీడాకారులకు మాత్రమే పరిమితం కావాలి కానీ ఎవరికి పడితే వారికి ఇవ్వడం వలన గ్రౌండ్ గుంతలు పడి ఆటలు ఆడుకునే విధంగా ఉండదన్నారు. రాజకీయ పార్టీల మీటింగ్‌లు, మతాలకు సంబంధించిన మీటింగ్‌లు, ఇతర ప్రదర్శనలకు అనుమతులు ఇవ్వవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మోసినలి, చెగొండి మురళియాదవ్, కార్యవర్గ సభ్యులు ఫారూఖ్, అతీఫ్, శ్రీనివాస్, సత్యం, సుందర్‌సింగ్, రాంసింగ్, ఏడుకొండలు, వెంకన్న, శ్రీధర్, జానీ, ప్రవీణ్ తదితరులున్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



హాలియా : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ జనార్దన్‌గౌడ్

హాలియా : మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ జనార్దన్‌గౌడ్ అన్నారు. అల్వినా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా పట్టణం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడుతాయన్నారు. మండు వేసవిలో ప్రజలు తాగునీటికి అల్లాడుతారని అలాంటి వారికి చల్లని నీటిని అందిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం అల్లాడకుండా ఉండేందుకు అల్వినా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అల్వినా ఫౌండేషన్ చైర్మన్ బహుదూర్ షా మును ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బహుదూర్ షాతో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్స్‌లో సిబ్బంది, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు ఇచ్చి బకాయిదారుల నుంచి బకాయిలు రాకుంటే జప్తి కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలన్నారు. రూ.5లక్షల వరకు ఉన్న బకాయిదారుల ఆస్తులను జప్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలన్నారు. రెడ్ నోటీసులు తప్పని సరిగా ఇవ్వాలని, ఇవ్వని వారికి వెంటనే రెడ్ నోటీసులు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు 33శాతం మేరకు మాత్రమే వసూలు అయిందన్నారు. బకాయిదారులకు మరో సారి రెడ్ నోటీసులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ డి. కళ్యాణి, ఆర్ఐ రాకేష్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ : విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టించిన ఉపాధ్యాయులను అధికారులు సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజగట్టు, పుట్టలగడ్డ ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి మాట్లాడారు. ఈనెల 11 వరకు పుట్టలగడ్డ పాఠశాలలో విద్యార్థులు ఉన్నారని ఇద్దరు ఉపాధ్యాయులను ఇక్కడ డిప్యూటేషన్‌పై పంపించగా అదే పాఠశాలలో విద్యార్థులు లేరంటూ ఆ ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు డిప్యూటేషన్ చేయడం వెనుక ఆంతర్యమేంటన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని లేనట్లయితే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

శివాజీకి బీఆర్ఎస్ నాయకుల నివాళి

నాగార్జునసాగర్ : బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మూడావత్ శివాజీనాయక్ మృతదేహాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. రెండు రోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. నివాళు లర్పించిన వారిలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఏబీటీ ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, బాబు రావు నాయక్, పెద్దవూర మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి రవినాయక్, కర్ణబ్రహ్మానందరెడ్డిలు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్డీఓ బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : మిర్యాలగూడ ఆర్డీఓ జి.శ్రీనివాస్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ బి.చెన్నయ్య జగిత్యాల జిల్లాకు భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాలలో పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్‌రావు మిర్యాలగూడకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ యాదగిరి

మిర్యాలగూడ అర్బన్ : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మిర్యాలగూడ ఫైర్ ఆఫీసర్ ఎస్. యాదగిరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో అగ్ని ప్రమాద వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డెమో ద్వారా అగ్ని ప్రమాదం సమయంలో వాటిని ఆర్పే ప్రయత్నం చేసే విధానాలను వివరించరు. ఈ కార్యక్రమంలో ఫైర్‌మెన్ బి.పాల్, డి.మహేందర్, మారయ్య, సురేష్, ప్రిన్సిపాల్ జయరాజన్, కె.జాన్సి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికకు నోటిఫికేషన్

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 20వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 22వ తేదీ వరకు విత్‌డ్రాకు అవకాశం, 28వ తేదీన పోలింగ్ జరగనుంది. అదేరోజు ఓట్ల లెక్కింపు పూర్తయితే నూతన కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కొండమల్లేపల్లి : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. శుక్రవార చెన్నమనేనిపల్లి గ్రామ శివారులో అక్రమంగా మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లోడుతో వస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు.